

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## నాచగిరి బ్రహ్మోత్సవాలకు ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆహ్వానం

**వర్గల్, మార్చి 16, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి నవాహ్నిక బ్రహ్మోత్స వాలు ఈనెల 19వ తేదీనుండి 30వ తేదీవరకు జరుగనుండగా ఆలయ కార్యనిర్వహణాధికారి పి. విశ్వనాథశర్మ ఆదివారం పలువురు ప్రముఖులకు ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డిలను కలిసి స్వామివారి జ్ఞాపిక, ప్రసాదముతోపాటు ఆహ్వానపత్రిక అందజేసి ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన వారు బ్రహ్మోత్స వాలకు హాజరవుతామని తెలిపినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వి.సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

**జోగిపేట, మార్చి 16, జోగిపేట:**
అర్ధరాత్రి పంటపొలాలవద్ద విద్యుత్‌వైర్లు దొంగలించేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు షాక్‌కుగురై వ్యక్తి మృతిచెందిన సంఘటన అందోలుశివారులోని మంజీరానదిపరిసరాల్లో శనివారంరాత్రి చోటుచేసుకుంది. పోలీసులుకథనం ప్రకారం, వివరాలు ఇలా ఉన్నాయి. జోగిపేట బుడగజంగంకాలనీలోని చిత్తారిసంగమేశ్వర్(35) శనివారంరాత్రి మంజీరానదిపరిసరాల్లోని పంటపొలాల్లో విద్యుత్‌వైర్లు దొంగలించేందుకు వెళ్లాడు. కాగా, తరచుగా వైర్లుకోసుకెళ్తుండటంతో రైతులు పంటపొలాలకు ఫెన్సింగ్‌లువేసుకొని రాత్రి సమయాల్లో విద్యుత్‌సరఫరా ఉండేలాచూస్తున్నారు. శనివారంరాత్రి వైర్లుదొంగలించేందుకువెళ్లిన చిత్తారి సంగమేశ్వర్ విద్యుత్‌షాక్‌కుగురై అక్కడికక్కడేమృతిచెందాడు. ఆదివారంఉదయం పంటపొలాలకు వెళ్లిన రైతులుగమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనాస్థలానికిచేరుకున్న జోగిపేట సిఐ అనిల్‌కుమార్ మృతదేహాన్ని జోగిపేట ప్రభుత్వాసుపత్రికితరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## రెవెన్యూ డివిజన్ కోసం తప్పక కృషిచేస్తా
**-భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్**



ఎంపికి వినతిపత్రం అందిస్తున్న జెఏసి నాయకులు

**చేర్యాల, మార్చి 16, ప్రభాతవార్త:**
చేర్యాల రెవెన్యూ డివిజన్ చేయడానికి తప్పక కృషిచేస్తానని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చేర్యాలకు వచ్చిన ఆయనను చేర్యాల జెఏసి నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందించారు. నియోజకవర్గ కేంద్రంగా వెలుగువెలిగిన చేర్యాల గత బిఆర్ఎస్ పాలనలో నూతనజిల్లాల ఏర్పాటులోభాగంగా కొంతప్రాంతం జనగామ, మరికొంతప్రాంతం సిద్ది పేటలో కలిపారని ఎంపికి వివరంగాతెలియజేశారు. ఈసందర్భంగా ఎంపి స్పందించి మాట్లా డుతూ చేర్యాలడివిజన్ అంశంపై తనుస్పష్టమైన అవగాహనకలిగి ఉన్నానని తప్పకుండా రెవెన్యూ డివిజన్ చేసేందుకు నేను కచ్చితంగా ముందుంటానని తెలిపారన్నారు. అంతేకాకుండా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి త్వరలోనే ఏర్పాటుకు కృషిచేస్తానని హామీ ఇవ్వడంతో ఎంపికి జెఏసి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రామగళ్ళ పరమేశ్వర్, అందె అశోక్, అందె బీరన్న, బుట్టి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, సనవాల ప్రసాద్, పిల్లి చంద్రం, పాల లక్ష్మీనారాయణ, అందె నాని, గద్దల మహేందర్, ఈరి భూమయ్య, ఎండి.జహురుద్దీన్, కొండ పాక బిక్షపతి, బండి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గ్రూప్2లో 103వ ర్యాంక్..అభ్యర్థిని సత్కరించిన మంత్రి

**హుస్నాబాద్‌రూరల్, మార్చి 16, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డిల కుమారుడు మణి కంటేశ్వర్‌రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్2 ఫలితాలలో 103వ ర్యాంకు సాధించడంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ ఆదివారం పట్టణంలోని మంత్రిక్యాంపుకార్యాలయంలో రాష్ట్రరవాణా,బిసిసంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీపరీక్షలలో జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగ నోటిఫికేషన్‌లలో హుస్నాబాద్ ప్రాంతంనుండి నిరుద్యోగ యువతీయువకులు ఎక్కువ ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. నియోజకవర్గవ్యాప్తంగా చదువుకున్న యువతీయువకులు ఉద్యోగాలు సాధించడంలో ఈప్రాంత ఎమ్మెల్యేగా తనవంతు సహాయసహకా రాలు అందిస్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో ఛైర్మెన్ బొలిశెట్టి శివయ్య, సీనియర్‌నాయకులు చిత్తారి రవిందర్‌తోపాటు ఉన్నారు.

## అసెంబ్లీలో గళంవిప్పి ప్రభుత్వాన్ని నిలదీస్తా
**-మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీచేస్తున్న తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త:**
ఎన్ని అక్రమకేసులు పెట్టినా, బెదిరింపులకు గురిచేసినా భయపడకుండా సిద్దిపేట, మెదక్ అభివృద్ధిపై అసెంబ్లీలో గళంవిప్పి ప్రభుత్వాన్ని నిలదీస్తానని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గంలోని వివిధమండలాలకు చెందిన 184మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీచేసి మాట్లాడారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఏమాత్రం పురోగమనం లేదని తిరోగమనంలో ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకిరాగానే రేవంత్‌రెడ్డిసర్కారు సిద్ధిపేట అభివృద్ధినిచూసి ఓర్వలేక ఈర్ష్య తో అడ్డుకుంటుందన్నారు. కెసిఆర్ హయాంలో సిద్ధిపేట అభివృద్ధి పరుగులుపెడితే కాంగ్రెస్ హయాంలో కుంటుపడుతుందన్నారు. రేవంత్‌రెడ్డి చేస్తున్న మోసాలను ప్రజలు గమనిస్తున్నారని తిరిగి కెసిఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్‌సర్కారు పూర్తిగావిఫలమైందన్నారు. రాష్ట్రంలో పంటలు ఎండి పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆదిదంపతుల కళ్యాణోత్సవం
**-కళ్యాణోత్స వంలో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు**



దత్తగిరి ఆశ్రమంలో పూజలు చేస్తున్న ప్రభుత్వ సలహాదారు కేశవరావు

**ఝరాసంగం, మార్చి 16, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో దత్తగిరి మహారాజ్ 46వ వార్షిక అమరతిథివేడుకలకు రాష్ట్రసలహాదారు కేశవరావుహాజరై ఆశ్రమంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమానికిచేరుకున్న కేశవరావును ఘనంగాస్వాగతంపలికారు. ఆశ్రమంలో పీఠా ధిపతులు 1008 వైరాగ్యశిఖామణి అవధూత గిరిమహారాజ్, మహామండేశ్వర్ సిద్ధేశ్వరానందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహామృత్యుంజయ జపయజ్ఞంలో కేశవరావు పాల్గొని పూజలు నిర్వహించి కేశవరావు మొక్కులు చెల్లించుకున్నారు. ఆశ్రమంలో ఉదయం నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు తెలుగురాష్ట్రాలతోపాటు కర్ణాటక,మహా రాష్ట్ర ప్రాంతాలనుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు ఇబ్బందులు కల్గకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అల్లాడి వీరేశంగుప్తా, విశ్వమానవధర్మప్రచారసంఘం నాయ కులు శేరి నర్సింగరావు, రాజుపాటిల్, జిల్లా శివశక్తి అధ్యక్షులు శ్యామ్‌రావుపాటిల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్‌రెడ్డి, కెటిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం

**జగదేవ్‌పూర్, మార్చి 16, ప్రభాతవార్త:**
అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిచేసిన అనుచితవ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్‌చౌరస్తావద్ద మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జగదీష్‌రెడ్డి, కెటిఆర్ దిష్టిబొమ్మలు దగ్ధంచేసి నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కొండపోచమ్మ మాజీఛైర్మన్ పీర్లపల్లి,గొల్లపల్లి మాజీఎంపిటిసిలు మహేందర్‌రెడ్డి,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లు లేక రియల్‌బూమ్ ఢమాల్

**-ఆందోళనలో ఇన్వెస్టర్లు**
**-నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు లేకపోవటమే ప్రధాన కారణం**

**జోగిపేట, మార్చి 16, ప్రభాతవార్త:**
ప్రతిమనిషి జీవితంలో కూడు, గుడ్డ ఎంత ప్రాముఖ్యమో అంతే ప్రాముఖ్యత గూడు(ఇళ్లు)కు ఉంది. విపరీతంగా పెరిగిపోతున్న జనాభా పరిస్థితుల్లో ముఖ్యమైన పట్టణాల్లో విచ్చలవిడిగా వెంచర్లు వెలుస్తున్నాయి. పసిడి పంటలు పండే పచ్చనిపంటపొలాలను వ్యవసాయేతరభూములు గామార్చి వెంచర్లువేసి ప్లాట్లు అమ్ముకుంటున్నారు. సంగారెడ్డిజిల్లాలోనే ప్రధానపట్టణం అందోలు-జోగిపేటమున్సిపాలిటీలో కూడా ఇప్పటికే ఉన్న వాటితోపాటు మరికొన్నివెంచర్లు సిద్ధమౌతు న్నాయి. అందోలు నియోజకవర్గకేంద్రమైన జోగి పేట ఒకప్పుడు ప్రముఖవ్యాపారకేంద్రంగా విలసిల్ల టంతో చుట్టుపక్కల గ్రామాలప్రజలు ప్రతి విష యానికి జోగిపేటకు వచ్చేవారు. కొద్దోగొప్పో ఉన్న వారు, గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు,నాయకులు, ఆర్థికంగా ఉన్నవారు జోగిపేటలో ఉండడానికి ఇష్ట పడేవారు. చాలామట్టుకు చుట్టుపక్కల గ్రామాల వారు జోగిపేటలో అవసరమైతే ఇళ్లు కొనుగోలు చేసిలేదా ఇళ్లలో అద్దెకు ఉండేవారు.కానీ ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది.

**జోగిపేటకు దూరంగా జాతీయరహదారి వెంచర్లకు పెద్దమైనస్...**
ప్రధానంగా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ ఆవిర్భావం అనంతరం జోగిపేట ఫైర్‌స్టేషన్ వెనక భాగంలో అప్పటి మాజీమున్సిపల్‌ఛైర్మెన్ కవిత సురేందర్‌గౌడ్ సమయంలో బృందావన్‌వెంచర్‌ను ఏర్పాటుచేశారు.ఈవెంచర్ సక్సెన్‌కావటం, అందు లోని ప్లాట్లకు డిమాండ్ నాలుగైదింతలు పెరగ టంతో మిగతారియల్టర్లకన్ను జోగిపేటలో వెంచర్ల ఏర్పాటుపైపడింది. దీంతో ఒక్కొక్కరుగా జోగిపేట లో వెంచర్లు ఏర్పాటు చేయడానికి ముందుకువచ్చి తమశక్తిమేరకు నూతనవెంచర్లను ఏర్పాటుచేస్తు న్నారు. ఇదిలా ఉంటే బృందావన్‌వెంచర్‌లో పూర్తి గా అమ్మకాలు జరిగిపోయి దాదాపుగా అందులో మెజార్టీ కొనుగోలుదారులు భవనాలు నిర్మించుకు న్నారు. కాగా అందోలుశివారులో కల్లుడిపోకు వెళ్లే దారిలో మరోవెంచర్‌లోకూడా ప్లాట్ల అమ్మకాలు పూర్తయి, రీసేల్ నడుస్తున్నాయి. ముఖ్యంగా గత రెండున్నరసంవత్స రాల కాలంగా ఏర్పాటవుతున్న వెంచర్ల విషయంలోనే ఇబ్బందికరపరిస్థితి నెల కొంది. దీనికి ప్రధానకారణం నాందేడ్-అకోలా జాతీయరహదారి గతంలో జోగిపేట పట్టణంలో నుంచి వెళ్లేది. ఇది ప్రస్తుతం జోగిపేటకు అవతలి వైపుగా రెండుకిలోమీటర్ల దూరంగావెళ్లింది. దీంతో పాటు ఇక్కడ నాణ్యమైన ప్రముఖ విద్యాసంస్థలు, అలాగే పేరుపొందిన ప్రైవేటు ఆసుపత్రులు లేక పోవటంతో ఇక్కడ కొత్తగా ఏర్పాటుచేస్తున్న వెంచ ర్లవారికి ప్లాట్లు అమ్ముకోవటం తీవ్ర ఇబ్బందికరం గా మారింది. చాలామంది ఈరెండుకారణాలవల్లనే సంగారెడ్డి ప్రాంతంలోకి తరలివెళ్తున్నారు.

**జోగిపేట అభివృద్ధికి మంత్రి ప్రత్యేక చొరవ చూపినా...**
గతంలో జిల్లాలోనే ప్రముఖ వ్యాపారకేంద్రంగా వెలుగు వెలిగిన జోగిపేట పట్టణం నేడు సరైన వ్యాపారంలేక వెలవెలబోతుంది. దీనికికారణం జోగిపేట వ్యవసాయమార్కెట్ పూర్తిగా నామ మాత్రం వ్యాపారంతో కొనసాగుతుండగా వట్‌పల్లి మార్కెట్ చాలా ప్రసిద్ధిచెందింది. దీంతో జోగిపేట కు మార్కెట్‌కువచ్చే రైతులుసైతం వట్‌పల్లి మార్కెట్‌కు తమపంటలను తరలిస్తున్నారు. జోగి పేటకుదూరంగా జాతీయరహదారి వెళ్లడంతో జోగి పేటకు భారీనష్టం వాటిల్లగా వట్‌పల్లి మార్కెట్‌తో కూడా జోగిపేటలో వ్యాపారం బాగా దెబ్బతిన్నది. ఈపరిస్థితుల్లో నూతనంగా రాష్ట్రవైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జోగిపేట అభి వృద్ధికి ప్రత్యేకప్రణాళిక సిద్ధంచేసి, ఆమేరకు అభి వృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. జోగిపేటకు పూర్వవైభవం తేవాలనే దృక్పథంతో రూ.80 కోట్లతో జోగిపేటలోని రిక్షాకాలనీ వెనకనుంచి ఫైజాబాద్‌వరకు కొత్తరోడ్డును నిర్మాణం చేస్తు న్నారు. దీంతో ఈరోడ్డుకు ఆనుకొని కొత్తగా మరి కొన్ని వెంచర్లను ఏర్పాటుచేస్తున్నారు. అట్లాగే సంగుపేటనుంచి అన్నాసాగర్‌వరకు రూ.22కోట్ల తో రోడ్డు డివైడింగ్ చేస్తున్నారు. వీటితోపాటు అందోలుశివారులో నర్సింగ్‌కళాశాల, మాతాశిశు సంరక్షణాకేంద్రం మంజూరుచేయటంతోపాటువాటి నిర్మాణంపనులు వేగంగా జరుగుతున్నాయి. ఇంత చేస్తున్నాకూడా చాలామంది జోగిపేటలో ఉండడా నికి అంత ఆసక్తి చూపడంలేదు.

**నూతన వెంచర్లలో కొనుగోళ్లు అంతంత మాత్రమే!**
ఈపరిస్థితుల్లో అందోలు-జోగిపేట మున్సిపాలిటీ ఇప్పటికే అన్ని అప్రూవల్స్ పొందిన వెంచర్లలో కొనుగోళ్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి. ముఖ్యంగా కమర్షియల్‌గా పనికివచ్చే ప్లాట్లను మాత్రమే కొనుగోలు చేసేందుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. లోపలిప్లాట్ల విషయంలోమాత్రం అంత ఆసక్తిచూపటంలేదు. దీంతో ఇప్పటికే ఏర్పా టయిన వెంచర్లలో కొనుగోళ్లలేక, పెద్దఎత్తున పెట్టుబడిపెట్టినవారు ఆందోళన చెందుతున్నారు. అయితే ఉన్నవాటిలోనే ప్లాట్ల కొనుగోళ్లలేక ఇబ్బం దులు పడుతుంటే కొత్తగా ఏర్పాటయ్యే వెంచర్లు ఏమేరకు సక్సెస్ అవుతాయన్న ప్రశ్న తలెత్తు తోంది. రియల్‌భూమ్ పూర్తిగా పడిపోవటంతో వెంచర్లలో ప్లాట్లకొనుగోళ్లు ఊహించినమేరకు జర గదన్న అభిప్రాయం పలువురు వ్యక్తంచేస్తున్నారు.

**సంగారెడ్డిచుట్టుపక్కల స్థిరపడేందుకే ఆసక్తి...**
నాందేడ్-అకోలా రహదారి జోగిపేటకు రెండు కిలోమీటర్ల దూరంనుంచి వెళ్లటంతో జోగిపేట, చుట్టుపక్కల ప్రాంతాలకుచెందినవారు చాలా సులువుగా సంగారెడ్డికి వెళ్లగలుగుతున్నారు. కేవలం ఇరవైనిమిషాల్లో సంగారెడ్డికి చేరుకుంటు న్నారు. ఈపరిస్థితుల్లో గతంలో జోగిపేటలో నివా సం ఉన్నవారుకూడా జోగిపేటను వదిలి సంగా రెడ్డికి షిఫ్ట్ అవుతున్నారు. ఇప్పటికే చాలామంది జోగిపేట, చుట్టుపక్కలగ్రామాలకుచెందిన ఉద్యో గస్తులు, పలువురునాయకులు, ఆర్థికంగా ఉన్న వారు సంగారెడ్డిలో ప్లాట్లు కొనుగోలుచేసి, ఇళ్లు నిర్మించుకుని అక్కడికి షిఫ్ట్ అయ్యారు. అక్కడ స్థిరపడ్డవారు తమసర్కిల్‌కు సంబంధించిన వారిని సంగారెడ్డి చుట్టుపక్కల ప్లాట్లనుకొనేందుకు ఎంక రేజ్ చేస్తున్నారు. దీనికి అత్యంతప్రధానకారణం, నాణ్యమైనవిద్య, వైద్యం అక్కడ అందుబాటులో ఉండటమేనని చెబుతున్నారు. ఈపరిస్థితుల్లో అందోలు-జోగిపేట మున్సిపాలిటీపరిధిలో ఏర్పా టైన,ఏర్పాటవుతున్న వెంచర్లపరిస్థితి అగమ్య గోచరంగా మారనున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఐక్యతకు సూచన ఇఫ్తార్ విందు

**-కేబినెట్‌లో మైనార్టీలకు చోటు కరువు**
**-మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు**



ఇఫ్తార్ విందులో మాజీమంత్రి హరీష్‌రావు

**రామచంద్రాపురం, మార్చి 16, ప్రభాతవార్త:**
ఇఫ్తార్‌విందులు ఐక్యతకుసూచన అని మాజీమంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం రాత్రి తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని విద్యుత్‌నగర్‌లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో మాజీమంత్రి హరీష్‌రావు పాల్గొని మైనార్టీలతోకలిసి ఇఫ్తార్‌విందును ఆరగించారు.మాజీ ఛైర్మన్ లలిత సోమిరెడ్డి వివాహవార్షికోత్స వాన్ని పురస్కరించు కుని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మాజీమంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సోమిరెడ్డి గత 20 సంవత్స రాలు ఇఫ్తార్‌విందును ఏర్పాటుచేయడం అభినందనీ యమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మైనార్టీలకు అన్యాయంచేస్తోందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా మైనార్టీలకు 4వేలకోట్లు మైనార్టీలసంక్షేమానికి ఇస్తామనిచెప్పి గతబడ్జెట్‌లో 3వేలకోట్లు పెట్టారని దుయ్య బట్టారు. బడ్జెట్‌లో కేటాయించిన మూడువేల కోట్లలో 1వేయి కోట్లు కూడా నేటివరకు ఖర్చు చేయలేదని ఆరోపించారు. 75 కోట్లరూపాయల ప్రత్యేక నిధులను కెసిఆర్ ఇచ్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 50కోట్లనిధులను రద్దుచేసిందని గుర్తు చేశారు. తెల్లాపూర్‌మున్సిపాలిటీకి పెండింగ్‌నిధులను విడుదల చేసి అభివృద్ధిపనులు పూర్తయ్యేలాచేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యేలు చింతప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి,మాజీఎమ్మెల్యేలు రసమయిబాల్‌కిషన్,చంటి క్రాంతికిరణ్,గువ్వల బాల్‌రాజు,కుర్ర సత్యనారాయణ, భారతీ నగర్,పటాన్‌చెరు కార్పొరేటర్లు వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి, మెట్టు కుమార్‌యాదవ్, మాజీకార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, బిఆర్ఎస్‌నాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, కొలాన్ బాల్‌రెడ్డి, బాలాజీ, పి.రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎర్రరాయి తరలిస్తున్న 2ట్రాక్టర్‌లు సీజ్



ఎర్రరాయి తరలిస్తున్న ట్రాక్టర్ దృశ్యం

**న్యాల్‌కల్, మార్చి 16, ప్రభాతవార్త:**
ప్రభుత్వ అనుమతులులేకుండా ఎర్రరాయిని తరలిస్తున్న 2ట్రాక్టర్‌లను (టిఎస్ 15యుఈ 4303, కెఎ38టి4041) సీజ్‌చేసినట్లు ఎస్ఐ చల్లా రాజశేఖర్ తెలిపారు. ఎస్ఐకథనం ప్రకారం... పోలీసుఠాణాపరిధిలోని గణేష్‌పూర్ చౌర స్తాలో వాహనాలను తనిఖీచేస్తున్న సందర్భంగా అటుగావచ్చిన ఎర్రరాళ్లతో ఉన్న 2ట్రాక్టర్‌లను పరిశీలించి ఎర్రరాయి తరలింపుపత్రాలు లేకపోవడంతో 2 ట్రాక్టర్‌లను సీజ్‌చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించామన్నారు.

## దాబాలపై ఎక్సైజ్‌పోలీసుల మెరుపుదాడులు

**-చట్టవిరుద్ధంగా మద్యంసేవిస్తున్న 9మందిపై కేసు నమోదు**
**-ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్**



దాబాలపై దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

**సిద్ధిపేట అర్బన్, మార్చి 16, ప్రభాతవార్త:**
సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని దాబాలపై శనివారంరాత్రి ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెరుపుదాడులునిర్వహించారు. పట్టణంలోని ఆర్ఎస్,చాముండి, మయూరి,గాయత్రి,గ్రీన్,సాయిరామ్,దుర్గా దాబాలపై దాడులు నిర్వహించారు. దాబాలలో చట్టవిరుద్ధంగా మద్యంసేవిస్తూ పట్టుబడ్డ 9మందిపై చట్టప్రకారం కేసులు నమోదుచేశారు. ఈసందర్భంగా ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పబ్లిక్ ప్రదేశాలలో,హోటళ్లలో,దాబాలలో,బహిరంగ ప్రదేశాలలో మద్యంసేవిస్తే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. దాబాలలో చట్టవిరుద్ధంగా మద్యం సరఫరాచేస్తున్న యజమానులపైన,దాబాలపైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు విజయ్, కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలకు అక్రమంగా మట్టి తరలింపు

**-మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్థులు**
**-చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**

**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త:**
సరైనవిధంగాలేని అనుమతి పత్రాలను చూపిస్తూ మట్టిని తరలిస్తున్న టిప్పర్‌వాహనాలను గ్రామస్థులు అడ్డుకున్నసంఘ టన ములుగు మండలపరిధిలోని తునికిబొల్లారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్థులుతెలిపిన వివరాలప్రకా రం మట్టిదందా నిర్వహించే కొందరువ్యక్తులు ప్రభుత్వంనుండి తీసుకున్న అనుమతిలోలేనివిధంగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అనుమతిలో ఉన్నదాని కంటే ఎక్కువమొత్తంలోమట్టినితరలిస్తూ వాల్టాచట్టానికి తూట్లు కొడుతున్నారు. ఇదిలా ఉండగా మండలపరిధిలో నిర్మాణంలో ఉన్న పలుపరిశ్రమలకు మట్టిని తరలిస్తున్నారని, ఈక్రమంలో తాము టిప్పర్‌వాహనాలను అడ్డుకొని వారినిప్రశ్నించగా సరైన సమాధానం చెప్పడంలేదని పేర్కొన్నారు. అధికారులు అడపా దడపా దాడులు నిర్వహించడంతప్ప మట్టిమాఫియాను అరి కట్టడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికా రులుస్పందించి చర్యలుచేపట్టాలని కోరుతున్నారు.



మట్టిని తరలిస్తున్న టిప్పర్ వాహనాలు

## మహిళ అదృశ్యం - కేసు నమోదు

**చిన్నశంకరంపేట, మార్చి 16, ప్రభాతవార్త:**
నిజాంపేటమండలం రజాక్‌పల్లిగ్రామానికి చెందిన బాలమల్లవ్వ(54), మండల పరిధి భాగీర్తిపల్లిగ్రామంలో నిర్వహిస్తున్న బీరప్పజాతరకోసం ఈనెల 10వతేదీ న బంధువుల ఇంటికివచ్చింది. 13వతేదీ ఉదయం బీరప్పగుడికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లోనుండి బయటకువెళ్లింది. ఎంతసమయమైనా తిరిగిరాకపోవడంతో బంధువులు గుడివద్దకు వెళ్లి వెతకగా అక్కడ లేకపోవడంతో చుట్టుప్రక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా బాలమల్లవ్వ ఆచూకీ లభించలేదు. కొడుకు శ్రీరామ్‌ఫిర్యాదుమేరకు చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నారు. మహిళ ఆచూకీ తెలిస్తే 8712657937, 8812657894 నంబర్లను సంప్రతించాలని వారు తెలిపారు.

## వృథాగా మిషన్ భగీరథ నీరు

**-వృథాగా పారుతున్న మిషన్ భగీరథ నీరు**



మిషన్‌భగీరథ పైప్‌లైన్ లీకేజి దృశ్యం

**అల్లాదుర్గం, మార్చి 16, ప్రభాతవార్త:**
ఆకతాయిల చేష్టలతో ప్రజలు తాగునీటికోసం తహ తహలాడాల్సి వస్తోంది. ఒకటి, రెండు సార్లు కాదు పైప్‌లైన్ మరమ్మతులుచేసిన ప్రతిసారి పైప్‌లైన్‌ను పగలగొట్టడం గుర్తు తెలియనిదుండగులు పనిగాపెట్టుకున్నారు.
ఇందుకు సంబం ధించి పూర్తివివరాల్లోకి వెళితే, మండలపరిధిలోని ముస్లాపూర్ గ్రామశివారులో 161వ జాతీయ రహదారి పక్కన మిషన్ భగీరథ నీటిని పైప్‌లైన్‌ద్వారా ముస్లాపూర్‌కు సరఫరా అవు తాయి. గుర్తుతెలియని వ్యక్తులు ముస్లాపూర్ గ్రామంపై కోపమో, ఆకతాయిలపనో తెలియదు కాని ప్రతిరోజు పైప్ లైన్‌ను పగలకొట్టడం పనిగాపెట్టుకున్నారు. పైప్‌లైన్‌ను పగల గొడుతుండటంతో గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరఫరా కాక ప్రజలు తాగునీటి కోసం అవస్థలు పడాల్సి వస్తోంది. వేసవికాలంలో కావడంతో గ్రామస్థులు తమ గొంతులను తడార్చుకునేందుకు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. పగిలినచోట పైప్‌లైన్‌ను గ్రామస్థులు మరమ్మతులు చేసుకుంటే మరుసటి రోజు అదేప్రాంతంలో పైప్‌లైన్ లీకేజి కావడం పరిపాటిగా మారిపోయింది. అనునిత్యం పైప్‌లైన్‌ను పగల గొడుతున్న దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని, గ్రామానికి నిత్యం మిషన్‌భగీరథ నీరు సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు గ్రామస్థులు వినతిచేస్తున్నారు.

## బెట్టింగులు వద్దు-గేమింగ్ యాప్‌లు తెరవద్దు
**-ఎస్‌పి పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి టౌన్, మార్చి 16, ప్రభాతవార్త:**
యువత, విద్యార్థులు బెట్టింగ్‌యాప్‌ల జోలికి వెళ్లవద్దని, గేమింగ్‌యాప్‌లు తెరిచి మోసపోవద్దని జిల్లా ఎస్‌పి పరితోష్‌పంకజ్ జిల్లాప్రజలకు సూచించారు. తక్కువసమయంలో ఎక్కువసంపాదన జోలికిపోయి ఉన్నడబ్బులను పోగొట్టు కుని తమ నిండుప్రాణాలకు త్యాగం చేసుకోవద్దని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ గేమింగ్ యాప్‌ల నిర్వాహకుల సూచనలమేరకే ఆపరేట్ చేస్తారని గుర్తుచేశారు. సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గమనిస్తే 100కు కాల్ చేయాలని, సమాచారం ఇచ్చినవారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్‌పి పరితోష్‌పంకజ్ సూచించారు.



జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**నిజాంపేట్, మార్చి 16, ప్రభాతవార్త :** ఆదివారం కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ని అవమానించిన జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు. మళ్లీ ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్మెట నారాయణ, కొలను జీవన్‌రెడ్డి, రాజిరెడ్డి, నవీన్, వీరబాబు, నారాయణరెడ్డి, బికెండ్ షా, మల్లికార్జున్, సురేందర్ యాదవ్, విష్ణు, శరత్, మహేందర్, వేణుగోపాల్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ఆంజనేయ వర్మ, హర్యానాయక్, మురళి, వెంకటేష్ పటేల్, కమ్మెట జీతయ్య, మోలీశ్వరరావు, లక్ష్మణ్, ఆదిరెడ్డి, ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**దూలపల్లిలో...**



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న

**కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :** కొంపల్లి మున్సిపాలిటీ దుల్లపల్లిలో పీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి, టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వాక్యాలను ఖండిస్తూ దూలపల్లి అంబరేడ్కర్ విగ్రహం వద్ద దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ జమ్మి దేవేందర్, బైరి శివకుమార్‌గౌడ్, కందాడి సుదర్శన్‌రెడ్డి, అశోక్, పాల్‌రెడ్డి, ప్రసాద్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డినగర్‌లో...**



జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రంగారెడ్డినగర్ 127 డివిజన్‌లో పీసీసీ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలమేరకు 127 డివిజన్ ప్రెసిడెంట్ బి.శివకుమార్ ఆధ్వర్యంలో స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి వాఖ్యలను ఖండిస్తూ ఆదివారం గాంధీనగర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలయ్య కాక, మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనారిటీ సీనియర్ నాయకుడు నయీమ్, మొహమ్మద్ యూసఫ్, కార్యం ప్రకాష్, శ్యామ్ బాబు, డివిజన్ మహిళా అధ్యాక్షురాలు మాధవి రాణి, చిన్నమ్మ, లీల, లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే బస్తీ బాట



బస్తీ బాటలో పాల్గొన్న కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్ తదితరులు

**అడ్డగుట్ట, మార్చి 16 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ అసెంబ్లీ పరిధిలోని వివిధప్రాంతాల్లో ప్రజాసమస్యల పరిష్కారానికే బస్తీబాట చేపడుతున్నామని కంటెస్టెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్‌కుమార్ తెలిపారు. ఆదివారం అడ్డగుట్ట డివిజన్‌లోని లోహియనగర్, అడ్డగుట్ట సి,డి సెక్షన్లలో విస్తృతంగా పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, విద్యుత్ వంటి సమస్యలను సంబంధిత అధికారులకు నివేదిక పంపించి వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు ఆదం సృజన్, ఆదం భరత్ కుమార్, గంట రాజు సాగర్, జలెందర్ రెడ్డి, షకీల్, కొమురమ్మ, చంద్రకళ, నరసమ్మ, రామలీలా తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి : ఎమ్మెల్యే

**కంటోన్మెంట్, మార్చి16 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 11 మందికి మంజూరైన ఎల్.ఓసి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. చెక్కులు ఆపద సమయంలో మెరుగైన వైద్యానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎల్.ఓసి, సిఎం.ఆర్.ఎఫ్ అందజేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సిఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బల్వంత్ రెడ్డి, నాగేశ్ యాదవ్, డి.సత్యనారాయణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

# కంటోన్మెంట్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్

**కంటోన్మెంట్, మార్చి 16 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ అన్నారు. ఆదివారం 2వ వార్డులోని రసూల్ పురా, హన్‌మాన్ టెంపుల్, బీరప్ప దేవాలయం పరిసర ప్రాంతాల్లో రూ. 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి, బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ వంశా తిలక్, 2వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత స్యామ్ సన్ రాజు, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్

**ఎంపీ,ఎమ్మెల్యేల ముందు కార్యకర్తల హంగామా ..**

2వ వార్డు రసూల్‌పురాలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, నామినేటెడ్ మెంబర్ బానుక నర్మదమల్లికార్జున్ రావడంతో ఒకపక్కా కాంగ్రెస్, మరోపక్క బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే, ఎంపీలకు స్వాగతం పలుకుతూ పోటా పోటీతో అటు బిజెపి, ఇటు కాంగ్రెస్ నేతలు జై కాంగ్రెస్ అంటూ ఒక వర్గం, జై బిజెపి అంటు మరొక వర్గం నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య ఏమి జరుగబోతుందోనని పోలీసులు అప్రమత్తమయ్యారు.



డంపింగ్ యార్డ్‌లో కూర్చుని ఎమ్మెల్యే మర్రి ధర్నా

## డంపింగ్ యార్డ్ తరలించాలంటూ ఎమ్మెల్యే మర్రి ధర్నా

**అల్వాల్, మార్చి 16 ప్రభాతవార్త:** ప్రజా ఆరోగ్యం పరిగణలోకి తీసుకుని తక్షణం ప్రభుత్వం మచ్చుబొల్లారం డంపింగ్ యార్డ్‌ను తరలించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజలుతో కలిసి డంపింగ్ యార్డ్‌లోని చెత్తలో కూర్చుని ఎమ్మెల్యే ధర్నాకు దిగారు. డంపింగ్ యార్డ్‌ను రాంకీ పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ స్మశానవాటిక కోసం దాతలు అందించిన స్థలాన్ని చెత్త పోయడానికి జిహెచ్ఎంసి ఉపయోగిస్తోందన్నారు. గతంలో ఇదే విషయమై రాంకీ ప్రతినిధులను హెచ్చరించడం జరిగిందని ఆయినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. వందకాలనీలకు చెందిన ప్రజలు యార్డ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణ పరిధిలోని నలుమూలలు నుంచి సేకరించిన చెత్తను వెంటనే టిప్పర్‌లులో లోడ్ చేసి తరలించాల్సి ఉంటుందన్నారు. చెత్త ట్రాన్స్‌సిస్ట్ పాయింగ్‌ను డంపింగ్ యార్డ్‌గా మార్చారని పేర్కొన్నారు. దుర్వాసనకు తోడు దోమలు, క్రిమి కీటకాలు మధ్య ప్రజల ఆవాసం చేస్తున్నారని తెలిపారు. యార్డ్ తొలగించేంత వరకు ప్రజా పోరాటం ఆగదని ఇందుకు తాను ముందుంటాని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అనీల్ కిషోర్, నందికంటి శ్రీధర్, దోలి రమేష్, పరమేష్, శోభన్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మహిళా జర్నలిస్టులు
## అనునిత్యం ఒత్తిడితో పనిచేయాలి : ఉమాసుధీర్

**చిక్కడపల్లి, మార్చి 16 ప్రభాతవార్త:** గృహిణిగా లేదా అడపిల్లగా ఇంటి పను లలో భాగస్వామ్యం వహిస్తూనే భద్రతా యుతమైన జర్నలిస్ట్‌గా అనునిత్యం వొత్తిడితో పనిచేస్తున్నారని ప్రముఖ పాత్రికేయురాలు ఎన్‌డిటివి తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి ఉమాసుధీర్ అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ హైదరాబాద్ యూని యన్ ఆఫ్ జర్నలిస్ట్ నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'జర్నలిజం మహిళలు సవాళ్లు అంశం'పై సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉమా సుధీర్ మాట్లాడుతూ ప్రతి మహిళా జర్న లిస్టు ఎందరో కథలను చూపటం లేదా రాయటం చేస్తూ వుంటారని కథ అంటే వాస్తవానికి దగ్గరగా చెప్పటం అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ అసెంబ్లీలో జర్నలిజం పై చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ జర్నలిస్ట్‌లకు ప్రత్యేక హక్కులు అంటూ ఏవీ లేవన్నారు. హద్దులు మించిన వ్యాఖ్యానాలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్నాయని ఇది జర్నలిజం రంగం ను దిగజ రుస్తుంది చెప్పారు. సీనియర్ జర్నలిస్టు స్వేచ్ఛ మాట్లాడుతూ జర్నలిజం రంగం ఎంచుకొనే మహిళలు మానసిక సంసిద్ధత స్థైర్యం వుండాలన్నారు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ ఉప అధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో మహిళల లీడర్‌గా ఎదిగటం తక్కున్నారు సమన్వయ కర్త నాగవాణీ స్వాగతం పలుకుతూ ఫెడరేషన్ సాధించిన విజయాలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు వేల మంది సభ్యులు వున్నారని తెలిపారు. అనంతరం పలువురు మహిళా జర్నలిస్ట్‌లకు అవార్డ్స్ బహూకరించారు.



మహిళా జర్నలిస్టు వాణిపుష్పను సన్మానిస్తున్న దృశ్యం





తెలంగాణ డైరీని ఆవిష్కరిస్తున్న ఎ.పద్మాచారి

## తెలంగాణ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

**సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యోగుల సంఘం రూపొందించిన 'తెలంగాణ డైరీ-2025' ఆవిష్కరణ ఆదివారం సాయంత్రం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా సంఘం గౌరవ ఛైర్మన్ ఎ.పద్మాచారి మాట్లాడుతూ సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటివరకు చేసిన పోరాటాలు, ఒడిదుడుకులు, విజయాలను సవివరంగా వివరించారు. సంఘం అమోదించిన 20 తీర్మానాలను ఈ సమావేశంలో ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా అమోదించింది. కరువు భత్యం బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, వేతన సంఘం సవరణ నివేదికను 2023 జులై1వ తేదీ నుంచి అమలు చేయాలని, ఉద్యోగులు, పింఛెన్‌దారులకు రావాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జివొ నెంబరు 317ను రద్దు చేసి రాష్ట్రపతి ఉత్తర్వులను పునసమీక్షించాలని, నిర్ణయం వెలువడే వరుకు పాత పది జిల్లాలను నోడల్ జిల్లాలుగా కొనసాగించాలని, సాధారణ బదిలీ షెడ్యూల్డ్‌ను విడుదల చేయాలని, దీర్ఘకాలికంగా ఒకే చోట పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సంఘం నేతలు సి.హెచ్.హరీష్‌కుమార్‌రెడ్డి, ఎం.రవీంద్రకుమార్, డా.పి.కృష్ణారావు, డా.వి.సురేందర్, రఘువీర్‌ప్రతాప్, సుధాన్‌రెడ్డి, పద్మక్క, జనార్ధన్‌రెడ్డి, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు

### కార్పొరేటర్ పవన్

**ఎల్‌బినగర్, మార్చి 16 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్య నగర్, మానస ఎన్‌క్లేవ్, మోహన్ నగర్, జనప్రియ, స్నేహపురి కాలనీలలో రూ.47లక్షల వ్యయంతో నూతనంగా ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ తెలిపారు. సత్యనగర్ జనప్రియ అపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అపార్ట్‌మెంట్ వాసులందరు ఓపెన్ జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలంగాణ పార్క్, ప్రజయ్‌నివాస్ ఫేజ్ 1లో కూడా నూతనంగా జిమ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అధ్యక్షుడు స్వామి, సెక్రటరీ కిషోర్, శ్రీనివాస్, భానుప్రసాద్, రామోహన్ రెడ్డి, పృథ్వి, నాయకులు మంచి రాజేష్, వెంకట్‌రెడ్డి, తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### స్పీకర్‌ను అవమానిస్తే ప్రజలను అవమానించినట్లే: మాజీ మేయర్

**సరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త:** స్పీకర్‌ను అవమానిస్తే యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానించినట్లేనని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ కన్వీనర్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జగదీశ్వర్‌రెడ్డితో పాటు కెటిఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పారిజాత మాట్లాడుతూ గతంలో మంత్రులుగా పని చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు సభా సాంప్రదాయాలు తెలియకపోవడం విచారకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరినీ గౌరవించుకోవాలనీ ప్రజా జీవితంలో ఉన్న వారు జాగ్రత్తగా మాట్లాడాలని ఆమె తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, పార్టీ నాయకులు బాల్‌నింగని జంగయ్య, గుర్రం లక్ష్మారెడ్డి, గట్టు బాలకృష్ణ, పెద్దబావి బాబు, సుదర్శన్‌రెడ్డి, క్యారగారి శ్రీధర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, సామ వరుణ్‌రెడ్డి, సూర్ణగంటి విజయ్, బొల్లపల్లి కుమార్, గిరి ముదిరాజ్, భాను తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్వర్‌రెడ్డి, కెటిఆర్‌లను దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## సీనియర్ సిటిజన్స్ సేవలకు తలసాని అభినందనలు

**సంజీవరెడ్డినగర్, మార్చి 16 ప్రభాతవార్త:** సామాజిక సేవా కార్యక్రమ నిర్వాహకులతోపాటు ఆరోగ్య విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్స్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఆదివారం సనత్‌నగర్‌లోని బి.కె.గూడలో శ్రీనివాస సమాజ సేవా చారిట్రబుల్ ట్రస్ట్ ఆస్టర్ ప్రేమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్‌క వైద్య పరీక్షల పరికరాలు, ట్యాబ్‌లెట్లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి కాలంలో పేదలకు అన్నదానం, ఉచిత వైద్య శిబిరాలు, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పటల్ యాజమాన్యం శ్రీనివాస సమాజ చారిటబుల్ ట్రస్ట్‌కు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతులమీదుగా సిఎస్ఆర్ ఫండ్ కింద రూ.10 లక్షల చెకు ్కను అందజేశారు. సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య పరిరక్షణ కోసం ఆర్థిక సహాయం అందజేయడం పట్ల ఆసుపత్రి యాజమాన్యాన్ని తలసాని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ మాజీ కార్పోరేటర్ నామన శేషకుమారి, సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, శ్రీనివాస సమాజ చారిటబుల్ ట్రస్టీ పార్థసారధి, మాణిక్ రావ్ పాటిల్, ప్రమ్ ఆసుపత్రి ప్రతినిధులు, డాక్టర్లు సుష్మ, రవిశంకర్, అనంతరెడ్డి, కృష్ణారెడ్డి, అమీర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావ్, సీనియర్ నాయకులు ప్రవీన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, రాజేశ్ ముదిరాజ్, కూతురు నర్సింహా, గోపి లాల్ చౌహాన్, కట్ట బలరాం, వనం శ్రీనివాస్, హరి, మధు తదితరులు పాల్గొన్నారు.





శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్‌కు ఆస్టర్‌ప్రేమ్ అందించిన చెక్కును అందజేస్తున్న తలసాని



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

**అప్జల్‌గంజ్, మార్చి 16 ప్రభాతవార్త:** భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ప్రాణ త్యాగంచేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు దేశచరిత్రతోపాటు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెలో అమరవీరుడిగా నిలిచిన మహోన్నత నాయకుడని ప్రజాఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బొనాల శ్రీనివాస్‌గుప్త చెప్పారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి చిన్నారులు, పార్టీనాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారులకు చాక్లెట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో సుమిత్‌వాల్మీకి, భగవంత్, చంద్రప్ప, ఓ.రంగయ్య, సురేష్ గౌడ్, చందన్‌సింగ్ ఖాల్సా, జి.రాము, నందిని, వరలక్ష్మి, నిషా పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ వెంటనే జరగాలి : బైరి వెంకటేశం

**అడ్డగుట్ట, మార్చి 16 ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీలలోని 57 ఉపకులాలు ప్రయోజనం పొందేందుకు ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎంబిఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేశం డిమాండ చేశారు. ఆదివారం తుకారాంగేట్ మాంగరోడి బస్తీలో నిర్వహించిన నూతన కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా యు.నాదన్, ప్రధాన కార్యదర్శిగా అరుణ్‌లాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.అజయ్, విజయ్, గణేష్, రతిలాల్, జీత్‌లాల్, సంజూ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్‌లో మాజీ మంత్రి దిష్టిబొమ్మ దగ్దం



ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్దం చేస్తున్న మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

**తార్నాక, మార్చి 16 ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఆ పార్టీ ఉప్పల్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు ఆదివారం మల్లాపూర్ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుతోవపట్టిస్తున్నారని ఆరోపించారు. అనంతరం ఎలిఫెంట్ సర్కిల్ వద్ద స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టీఆర్ఎస్ శాసన సభ్యులు జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు



నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**అల్వాల్, మార్చి 16 ప్రభాతవార్త:** సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని తక్షణం అరెస్టు చేయాలని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ నేతలు అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, వీసన్ మేరీ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పోలీసుస్టేషన్‌కు తరలిరావడం జరిగింది. జగదీష్ రెడ్డిని ఆరెస్టు చేయాలని వారు నిరసనకు దిగారు. దళిత నాయకుడు అయిన సభాపతిపై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్ల సమాజం చీదరించుకుంటోందని వారు పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రిని చేస్తానని పేర్కొని మాటమార్చిన వ్యక్తి కెసిఆర్ అని వారు విమర్శించారు. ఉన్నత స్థానంలో దళిత వ్యక్తి ఉండడాన్ని దొరల పార్టీ సహించలేకపోతోందని పేర్కొన్నారు. జగదీష్ రెడ్డిపై ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేయాలని అదే విధంగా తక్షణం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

### లాల్‌దర్వాజ శ్రీమహంకాళి దేవాలయం అభివృద్ధికి
## సిఎం రూ. 20 కోట్ల మంజూరు... భక్తుల హర్షం

**చార్మినార్, మార్చి 16 ప్రభాతవార్త :** తెలంగాణలో ఎంతగానో ప్రసిద్ది గాంచిన చారిత్రాత్మక లాల్‌దర్వాజ సింహవాహినీ శ్రీమహంకాళీ దేవాలయం అభివృద్ధి కోసం ఇరవై కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయించటంపై ఆలయం కమిటి ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పాతబస్తీ లాల్‌దర్వాజలో ఆదివారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో అత్యవసరంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చాంద్రాయణగుట్ట నియోజకవర్గం శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీకి ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటి ప్రతినిధులు మాట్లాడుతూ అసెంబ్లీలో నిన్న చర్చలలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన లాల్‌దర్వాజ శ్రీ మహంకాళీ దేవాలయం అభివృద్ధి కోసం ఇరవై కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారని, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి లాల్‌దర్వాజ అమ్మవారి దేవాలయం అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తూ జీఓ విడుదల చేసినందుకు కమిటి ప్రతినిధులు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటి ఛైర్మన్ సి.రాజేందర్ యాదవ్, కన్వీనర్ జి.అరవింద కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు బి.మారుతీ యాదవ్, ఎ.చంద్ర కుమార్, సాంస్కృతిక కార్యదర్శి ఎ.వినోద్ కుమార్, ఆలయ కమిటి మాజీ ఛైర్మన్లు సి.బంగ్లారాజు యాదవ్, కె.వెంకటేష్, కె.విష్ణు గౌడ్, సి.వెంకటేష్, ఎ.మాణిక్ ప్రభుగౌడ్, పోసాని విజయ్ కుమార్, సి.రాజ్‌కుమార్ యాదవ్, జె.లక్ష్మీ నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





మిఠాయిలు పంపిణీ చేస్తున్న ఆలయం కమిటి ప్రతినిధులు



రథోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

### ఘనంగా రమాసహిత సత్యనారాయణస్వామి రథోత్సవం

**ఉప్పల్, మార్చి 16 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి ఆలయ వార్షిక బ్రహోత్మవ్సా లు ఆదివారంతో ముగి శాయి. ఉత్స వాల్లో భాగంగా గత గురువారం నుంచి ప్రతి రోజు వివిధ కార్య క్రమాలు చేపట్టారు. ఆలయ కమిటి ట్రస్టీ కోట్ల నరసింహారెడ్డి, కార్యనిర్వహణ అధికారి విజయభారతి, శంకర్, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పూస సత్తయ్య, ఎ.జగదీష్‌కుమార్, జి.విజయభాస్కర్, ముత్యాల బాబురావు, కె. అశోక్, కె.అంబిక తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శని వారం రాత్రి రథోత్స వం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమా నికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హజరై పూజలు నిర్వహించారు. అనంతరం జరిగన రథోత్స వంలో ఆయన పాల్గొని భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం సేవాకాలం, బలిహరణం, తీర్థప్రసాద గోష్టి, గరుడ వాహనసేవ నిర్వహించారు. శనివారం ఉదయం సేవాకాలం, ఆరగింపు, ప్రసాద వినియో గం, హోమం, బలిహరణము,శ్రీ సుదర్శన నారాసింహాఇష్టి, ఆరోగ్య, ఐశ్వర్యం, హోమం, బలిహరణం, శ్రీవారి గజవాహన రథోత్స వం నిర్వహించారు. ఆది వారం ఉదయం సేవాకాలం, హోమం, బలిహరణం,మహాపూర్ణాహుతి, అష్టోత్తర శతకళశాభిషేకం, శ్రీపుష్పయాగం, ద్వాదశ ఆరాధన, చంద్రప్రభ వాహనసేవ, అనతంరం దేవతా విసర్జన, శ్రీస్వామివారికి డోలోత్స వం, పండిత సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నేతలు పాల్గొన్నారు.

# తొలితరం దళిత కవి కుసుమ ధర్మన్న

**సైఫాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** కుసుమ ధర్మన్న కళాపీఠం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో కుసుమ ధర్మన్న జయంతిని పురస్కరించుకుని ఆదివారం రవీంద్ర భారతిలో సుసుమ ధర్మన్న స్మారక జాతీయ జీవన సాఫల్య పురస్కారాల ప్రదానం, 'కుసుమ ధర్మన్న రచనలు-సాహితీ సమాలోచన', 'కుసుమ ధర్మన్న కవనభేరి' పుస్తకాల ఆవిష్కరణ మహో త్స వం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పద్మశ్రీ,ఎపి సాహిత్య అకాడమీ మాజీ ఛైర్మన్, ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కుసుమ ధర్మన్న తొలితరం దళిత కవి అని, ధర్మన్న తన కలంతో, గళంతో ఏకకాలంలో అంటరానితనంపై పోరాడిన యోధుడని ప్రశం సించారు. ఆయన రచనలు చాలా గొప్పవని, సమాజాన్ని మెల్కొలిపే లాగ ఉన్నాయని కొని యాడారు. ధర్మన్న జయంతి సందర్భంగా రెండు కార్యక్రమాలు ఒకటి పుస్తకాల విష్కరణ, మరొ కటి జాతీయ జీవన సాఫల్య పురస్కారాలు అందజేయడం తనకు ఎంతో సంతో షంగా ఉందన్నారు.అనంతరం ఆయన రాష్ట్ర శాసనమండలి సభ్యుడు, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహిత గోరేటి వెంకన్నకు, సభా సామ్రాట్, ప్రఖ్యాత కవి, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు డా.బిక్కి కృష్ణకు జీవన సాఫల్య పుర స్కారాలు అందజశారు. ఈ సభకు డా.కోయి కోటేశ్వర్‌రావు అధ్యక్షత వహించగా, ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్, తెలుగు విశ్వ విద్యాలయం మాజీ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీ శంకర్, డా.జెల్దివిద్యాధర్, డా.విజలక్ష్మిపండిట్, సత్యనారాయణ, ర్యాలీ శ్రీనివాస్, కుసుమ బోగ రాజు, పత్రికాసంపాదకులు బైసా దేవదాస్, రాధా కుసుమ, కార్యదర్శి పి.బడేసాబ్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**తార్నాక, మార్చి 16 ప్రభాతవార్త :** నగరాభివృద్ధికి తోడ్పడే జీహెచ్ఎంసీ, జలమం డలి ఉద్యోగులకు... కాంట్రాక్టర్లకు డబ్బులు ఇవ్వ లేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. శాంతినగర్‌లో రూ. 18 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్, రూ.24.85 లక్షల వ్యయంతో మెట్టుగూడ దూద్ బావి వద్ద కమ్యూనిటీ హాల్ అదనపు ఫ్లోర్‌ను కిషన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల సంఘాల సమావేశాలు లేదా చిన్న చిన్న ఫంక్షన్లు చేసుకునేందుకు ఉపయోగపడేలా కమ్యూనిటీ హాళ్లు నిర్మించుకున్నామన్నారు. మౌలిక సదుపా యాలు కల్పిస్తున్న జీహెచ్ఎంసీ, జలమండలి సంస్థలు కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి వచ్చాయన్నారు. నిధుల కొరతతో పౌర సౌకర్యాలు మెరుగుపర్చలేని స్థితిలో ఉన్నాయి. దుర దృష్టవశాత్తు హైదరాబాద్‌లో చిన్న చిన్నపనులకు టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లు ముందుకు రాలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. సికింద్రాబాద్‌లోఉన్న బస్తీలు, గౌలిగూడ, ఖైరతాబాద్‌లో ఉన్న బస్తీలనూ పట్టించు కోవాలన్నారు.నేడు లష్కర్ నిధుల కొరత తో ఇబ్బంది పడుతోందన్నారు. సికింద్రాబాద్ నియో జకవర్గ ప్రాంత అభివృద్ధికి, హైదరాబాద్ ప్రజల సమస్యల పరిష్కారానికి బిజెపి తరఫున పోరా టం చేసి, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తా మన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్, కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, నాయకులు వంజరి రమేష్, బండ శివారెడ్డి, కందాడి నాగేశ్వర్ రెడ్డి, ఉపేందర్‌యాదవ్, వెంకటేష్‌గౌడ్, పోచయ్య యాదవ్, మల్లికంటి వీరన్న, కొన్నె సంపత్, సుక్క గణేష్ ముదిరాజ్, భిక్షపతి, రాముపర్మ, కారుణా కర్, ప్రకాష్ గౌడ్‌తో పాటు డీసీ సుభాష్‌రావు, డిఈ సానిటేష్ వేణు, డిఈ ఎలక్ట్రికల్ ప్రసన్న, డిఈ సువర్ణ, డిజీపీ, డీజీఎం సరిత, వేణుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం ..!

- టికెట్ కంటే..స్నాక్స్‌కే ఎక్కువ ..
- నగరంలోని మల్టీప్లెక్స్‌లలో అడ్డగోలు దోపిడీ
- తినుబండారులకు ఇష్టానుసారంగా రేట్లు
- ఏది కొనాలన్నా రూ. 100 నుంచి రూ. 300 చెల్లించాల్సిదే
- ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న యజమానులు
- చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్న తూనికలు కొలతల శాఖ



**హైదరాబాద్, మార్చి 16,ప్రభాతవార్త:** నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన రామ కృష్ణ ఆదివారం తనతోపాటు మరో ఇద్దరు కుటుంబ సభ్యులతో కలిసి కొత్తపేట్‌లోని ఓ మల్టీప్లెక్స్ థియేటర్‌కు సినిమా చూడానికి వెళ్లారు. విరామ సమయంలో కుటుంబసభ్యులకోసం స్నాక్స్ తీసు కుందామని క్యాంటీన్‌కు వెళ్లగా ఒక్క పాప్‌కార్న్‌కు రూ. 260, ఒక్కో కూల్‌డ్రింక్‌కు రూ. 250, రెండు సమోసాలకు రూ. 100 చొప్పున ఇలా ముగ్గురికి తీసుకోగా సుమారు వెయ్యి దాటింది. దీంతో అసహనం చెందిన రామకృష్ణ సినిమా టికెట్ రూ. 200 పెట్టి కొంటే ముగ్గురికి కలిపి రూ. 600 అయితే... కేవలం కూల్‌డ్రింక్స్, స్నాక్స్‌ కే రూ. 1100 చెల్లించాల్సి వచ్చిందని వాపో యారు.అలాగే పంజాగుట్టలో పేరుమోసిన మల్టీ ప్లెక్స్ థియేటర్. రూ.30 విక్రయించాల్సిన 90 గ్రాముల పాప్‌కార్న్ ప్యాకెట్‌ను 310 రూ.లకు విక్రయిస్తున్నారు. రూ.20కి విక్రయించాల్సిన రెండు సమోసాలను ఏకంగా రూ.100 విక్రయిస్తున్నారు. బేకరీల్లో రూ.10 లభించే ఎగ్‌పఫ్‌ను ఏకంగా 100కు విక్రయిస్తున్నారు. ఇదే కాదు నగరవ్యాప్తం గా మల్టీప్లెక్సుల్లో మునిపడి మాదిరిగానే తిను బండారాలను ఇష్టారీతిన విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోవడంతో ప్రేక్ష కుల్లో నిరాశ తప్పడం లేదు. నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం థియేటర్లు,మల్టీప్లెక్స్‌ల్లో కూల్‌డ్రింక్, పాప్‌కార్న్ సమోసా, ఐస్‌క్రీం,నీళ్లబాటిల్ వంటి ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కొన్నిరోజులపాటు థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో కొన్నిరోజులపాటు మార్పు వచ్చింది. కానీ ఇప్పుడు ఆ నిబంధనులను మల్టీప్లెక్స్ నిర్వా హకులు పట్టించుకోవడం లేదు. సెలవురోజుల్లో, తీరిక సమయాల్లో, స్నేహితులతో గానీ,కుటుంబ సభ్యులతో గానీ వినోదం కోసం కాసేపు సినిమా చూద్దామని థియేటర్‌కు వెళ్ళేవారికి లోపల తిను బండారాల ధరలు చూస్తే ప్రేక్షకుడి అహ్లాదం, ఆనందాన్ని ఆవిరిచేస్తున్నాయి. పట్టించునే వారు లేకపోడంతో థియేటర్,మల్టీప్లెక్స్‌ల యజమా నులు ఇష్టారాజ్యంగా తినుబండారాలను ఎమా ర్పీ ధరల కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. కొన్ని తినుబండారాలకు ధరలను కూడా వారే నిర్ణయించుకుంటున్నారు. నగరంలో సుమారు 120కిపైగా థియేటర్లు మల్టీప్లెక్స్‌లు ఉనా ్నయి. సినిమా చూస్తున్నంత సేపు ఎంతో సంతోషంగా ఉన్న ప్రేక్షకులకు విరామ సమయంలో తినిబండా రాల ధరలు చూస్తే ముచ్చెమటలు పడుతున్నాయి. విరామ సయంలో కుటుంబసభ్యులకు ఏదైనా తినిపిద్దామనుకుంటే ఒకటికి పదిసార్లు ఆలోచిం చాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. బయట ఉన్న ధరలతో పోలిస్తే థియేటర్ల లోపల ధరలు ఆకాశా న్నంటుతునా ్నయి. టికెట్టు ధర కంటే తినుబం డారాల ధరలు అధికంగా ఉండటం ప్రేక్షకుడు జీర్ణించుకోలేకపోతున్నారు.

**అంతా మాఇష్టం..**

ఏదైనా వస్తువు కానీ తినుబండారాలు కానీ తయారు చేసి వాటిని విక్రయించేందుకు ఎమ్మా ర్ ఏని నిర్ణయిస్తారు. ఆవస్తువు నాణ్యత,ముడి పదార్థాల విలువకు కొంతమేర లాభాన్ని జోడించి ఎమ్మార్పీని నిర్ణయిస్తారు. అయితే సినిమా థియే టర్లలో నిర్ణయించే తీరు మాత్ర ం ఎవరికీ అంతు బట్టడం లేదు. ఉదాహరణకు ఆలుగడ్డ మైదాపిండి తదితర వస్తువులతో తయారు చేసిన సమోసాను సుమారు రూ.10నుండి 15 ఖర్చుతో తయారు చేస్తుంటారు. ఈసమోసాలను ఏకంగా ఒక్కోదానికి రూ.50కి అమ్మడం ఎంతవరకు సమంజసం అని సాధారణ ప్రేక్షకులు ప్రశ్నిస్తున్నారు.

### ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

**చార్మినార్, మార్చి 16 ప్రభాతవార్త :** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకని సెట్విన్ మాజీచైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బాక్రీ అన్నారు. బహదూర్ పుర నియోజకవర్గం కిషన్‌బాగ్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఆది వారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సమరస్యానికి ప్రతీక అన్నారు. బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు సాయి కిరణ్ మాట్లాడుతూ ప్రజలు సోదర భావంతో కలిసి మెలిసి పండుగలను జరుపు కుంటున్నారన్నారు. కార్యక్రమంలో ముస్లింలు,బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సంజీవరెడ్డినగర్, మార్చి 16 ప్రభాతవార్త:** ఎస్ఆర్‌నగర్ శ్రీనాధరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెట్రో ఫిల్లర్ నెం ఏ 975 సుందర్‌నగర్ ఫుట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి చనిపోయాడని సమాచారం రావడంతో పోలీస్ పెట్రోలింగ్ సిబ్బందిని పంపగా అక్కడ సుమారు 60 సంవత్సరాల వృద్ధుడు మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి తెలుపురంగు షర్ట్, గ్రే కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని,చుట్టుపక్కల వారిని విచారించగా ఎలాంటి సమాచారం లభించకపోవడంతో కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామని ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. మృతి చెందిన వృద్ధుని వివరాలు ఎవరికైన తెలిస్తే ఎస్. ఆర్.నగర్ పోలీసులను ఆ శ్రయించాలని తెలిపారు.

### చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సికింద్రాబాద్, మార్చి 16 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ప్రాంగ ణంలోని ఫుట్‌పాత్‌పై అసస్మారక స్థితిలో పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తిని సిబ్బంది ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. దాదాపు 45 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి ఈనెల 13న సాయంత్రం ఫుట్‌పాత్‌పై ఉండడాన్ని గుర్తించారు. వెంటనే చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్చగా మృతి చెందాడు. మృతుడి వంటిపై తెలుపు షర్ట్, లేత ఆకుపచ్చ రంగు ప్యాంటు ధరించాడు. ఒంటిపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో గుండేపోటుగా పోలీసులు భావిస్తున్నారు. మృతుడికి సంబంధించిన వ్యక్తులు చిలకలగూడ పోలీసులను సంప్రదించాలని కోరారు.

### తుకారాంగేట్‌లో మహిళ అదృశ్యం

**అడ్డగుట్ట, మార్చి 16 ప్రభాతవార్త:** ఒక మహిళ అదృశ్యమైన సంఘటన తుకారాం గేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తుకారాంగేట్ మీనా ఆసుపత్రి ఎదురు గా నివాసం ఉంటున్న మణి బాయి కూతురు స్వర్ణలత(36) మల్కాజి గిరిలోని ఓ టిఫిన్ సెంటర్‌లో పనిచేస్తుంది. ఈనెల 15వ తేదీన ఉదయం పనికి వెళ్తున్నాని చెప్పి వెళ్లింది. స్వర్ణలత అటు పనికీ రాలేదని హోటల్ యజమాని స్వర్ణలత కుటుంబ సభ్యులకు తెలిపారు. ఎక్కడ వెతికినా ఆమె జాడ తెలియకపోవడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో ఎస్.అనిత దర్యాప్తు చేస్తున్నారు.

### ట్యాంక్‌బండ్ పై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**ముషీరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** మెంటల్ డిప్రెషన్‌తో ఒక వ్యక్తి ట్యాంక్‌బండ్‌పై నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి కథనం ప్రకారం... శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో లోయర్ ట్యాంక్‌బండ్ పై ఒక వ్యక్తి రక్తపు మడుగులో పడిఉన్నట్లు దోమలగూడ పోలీసులకు సమాచారం అందటంతో పెట్రోలింగ్ సిబ్బంది ఘటనా స్థలికి వెళ్లారు. ట్యాంక్‌బండ్ పైనుండి ట్యాంక్‌బండ్ కిందకు దూకటంతో తల పగిలి ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు గుర్తించారు. అతని జేబులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా మృతి చెందిన వ్యక్తి కూకట్‌పల్లి చెందిన ఘూకవాడ్ రాకేష్ (43) గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రాకేష్ కుమార్తె ఆరతి (19) తండ్రిని గుర్తు పట్టటంతో, పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందచేశారు. తన తండ్రికి మూడు నెలల క్రితం మెడ వెనుక భాగంలో ఆపరేషన్ కావటంతో మానసిక వత్తిడికి గురయ్యారని, బహుశా ఆ డిప్రెషన్‌లో ట్యాంక్‌బండ్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని ఆరతి అనుమానం వ్యక్తం చేశారు. ఆరతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

# మహిళలు స్వశక్తితో రాణించాలి : డిజిపి





మహిళలకు నియామక పత్రాలు అందజేస్తున్న రాష్ట్ర డిజిపి డా.జితేందర్, సిపి సుధీర్‌బాబు తదితరులు

**ఉప్పల్, మార్చి 16 ప్రభాతవార్త :** స్వశక్తితో బ్రతకడం ద్వారా మహిళల ఆత్మగౌరవం మరింత పెరుగుతుందని రాష్ట్ర డిజిపి డా.జితేందర్ పేర్కొ న్నారు. ఈ మేరకు ఆదివారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సెక్యూరిటి కౌన్సిల్ భాగ స్వామ్యంతో మహిళల కోసం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా రాచకొండ సిపి సుధీర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిజిపి డా.జితేందర్ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరివిధి అన్నారు. మహిళలు గృహిణిగా, తల్లిగా, ఉపాధ్యాయురాలిగా, స్నేహితురాలిగా, కూతురిగా, విభిన్న పాత్రలు పోషిస్తూ పురుషుడి విజయంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని అన్నారు. రాచకొండ సిపి సుధీర్‌బాబు మాట్లాడుతూ స్త్రీలను గౌరవించే చోట దేవతలు కొలువైఉంటారని అన్నారు. మహిళా దినోత్స వం సందర్భంగా మెగా జాబ్ మేళా నిర్వ హించేందుకు నిర్ణయించామని,సమాయభావం వల్ల ఆదివారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 3వేల మంది మహిళలు ఉద్యో గాల కోసం నమోదు చేసుకున్నారని తెలిపారు. అర్హత కలిగిన దాదాపు 2323 మంది ఉద్యోగాలు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పి.వి. పద్మజ, డిసిపి యాదాద్రి అక్షాంశ్ యాదవ్, డిసిపి ప్రవీణ్‌కుమార్, క్రైమ్ డిసిపి అరవింద్‌బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు, డిసిపి ఉమెన్ సెప్టీ ఉషా విశ్వ నాద్, డిసిపి రోడ్ సేఫ్టీ మనోహర్, స్పెషల్ బ్రాంచ్ డిసిపి నరసింహారెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణారెడ్డి, శ్యాంసుందర్, మల్కాజిగిరి ఎసిపి ఎ.చక్రపాణి, సైబర్ క్రైమ్స్ డిసిపి నాగలక్ష్మి, ఫోరమ్ వైజ్ జాయింట్ సెక్రటరీలు వాసుదేవరావు, డా.రాధిక నాద్, శ్రీనివాస్, వంశీ, సావిత్రి పలు వురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకుల అరెస్టు

**కొంపల్లి, మార్చి 16, ప్రభాతవార్త :** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి సేవిస్తున్న ఐద/గురు యువకులను పోలీ సులు అరెస్ట్ చేశారు. బాచుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రగతినగర్ మిథిలా నగర్ లోని ఎపిజె అబ్దుల్ కలాం జిహెచ్ఎంసి పార్క్ నందు శనివారం కొందరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని బాచుపల్లి పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు బాచుపల్లి సబ్ ఇన్ స్పెక్టర్ ఉన్నతాధికారుల అనుమతితో పార్క్ వద్దకు తన సిబ్బంది రమేష్, అశోక్ లతో కలిసి వెళ్లి అనుమానాస్పదంగా పార్క్‌లో తారసపడిన 5గురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. కంభం వేణుగోపాల్ రెడ్డి, అరవపల్లి దుర్గాప్రసాద్, జరపాల ప్రశాంత్ నాయక్, కసిన తనుజ్ నాగ కుమార్, కొంగర సాయిబాలాజీ అనే ఐదుగురు యువకులకు పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లుగా తేలింది. వారికి కంభం వేణు గోపాల్‌రెడ్డి విక్రయించినట్లుగా గుర్తించి వారి వద్ద మిగిలిన 60 గ్రాముల గంజాయితో పాటు స్కూటీ, ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. గౌలిదొడ్డికి చెందిన గుర్తుతెలియని వ్యక్తి నుంచి గంజాయి విక్రయించి నట్లుగా కంభం వేణుగోపాల్ అంగీకరించాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

### యువతిని మోసగించిన యువకుడి అరెస్టు

**సరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త:** ప్రేమించి పెళ్లి చేసుకుంటానని ఓ యువతిని నమ్మించి మోసంచేశాడని ఓ యువకునిపై వచ్చిన ఫిర్యాదుకు స్పందించిన పోలీసులు సదరు యువకుడిని అరెస్టు చేసి కేసును నమోదు చేశారు. ఈ సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు కథనం ప్రకారం జిల్లెలగూడకు చెందిన ఓ యువతి శనివారం రాత్రి మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి పూర్ణేశ్వర్‌రెడ్డి అలియాస్ లడ్డూ అనే యువకుడు తనను ప్రేమిస్తున్నానని వెంటపడి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఫిర్యాదు చేసింది. శారీరకంగా తనను వాడుకొని తీరా పెళ్లి విషయానికి వస్తే ఒప్పుకోవడం లేదని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో పూర్ణేశ్వర్‌రెడ్డిని అదుపులోకి తీసు కున్న పోలీసులు ఎస్సీ, ఎస్టీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి విచారణ చేస్తు న్నారు. కాగా యువతికి సంఘీభావంగా ప్రజా సంఘాల మహిళలు బాధిత కుటుంబసభ్యులతోకలిసి నిందితుడి ఇంటిముందు ఆదివారం ధర్నా జరిపాయి.

### స్విమ్మింగ్ పూల్‌లో డైవ్ కొట్టిన వ్యక్తి దుర్మరణం

**సరూర్‌నగర్, మార్చి 16ప్రభాతవార్త:** స్విమి ్మంగ్‌పూల్‌లో ఈత కొడుతూ తలకు గాయమైన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెం దాడు. ఈ విషాదకర సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథనం ప్రకారం హస్తినాపురం టిఫిన్ మాస్టర్‌గా పని చేసే జడ్పీ రోడ్‌లో నివాసం ఉంటున్న మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం రాచలపల్లె గ్రామానికి చెందిన ఎండి హసన్(60) ఆదివారం మధ్యాహ్నం అల్మాస్‌గూడ ఆర్కా స్కూల్ సమీపంలోనున్న జెఎస్ఆర్ స్విమ్మింగ్ పూల్‌కు ఈత కోసం వెళ్లాడు. అయితే పూల్‌లో డైవ్ కొట్టగా అతని తలకు తీవ్ర గాయమైంది. దీంతో బాధితుడిని హస్తినాపురంలోని నవీన ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ హసన్ మృతి చెందాడు. ఫిర్యాదు అందడంతో మీర్‌పేట్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### ఆర్థిక ఇబ్బందులతో కారు డ్రైవర్ ఆత్మహత్య

**సరూర్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ఓ కారు డ్రైవర్ ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషా దకర సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కారు డ్రైవర్‌గా పని చేసే హస్తినాపురం కస్తూరి కాలనీ నివాసి లోగిట్ల మధుసూదన్ (35) గత కొన్నాళ్లుగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి పెంచుకున్న అతను ఆదివారం ఉదయం ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని బలవర్మరణానికి పాల్పడ్డాడు. ఈ మేరకు మీర్‌పేట్ పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఒయు విసి అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వెనక్కు తీసుకోవాలి

## విద్యార్థి సంఘాల జెఏసి నాయకుల ఆందోళన



ఓ.యూ వైస్ చాన్స్‌లర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు

**తార్నాక, మార్చి 16 ప్రభాతవార్త :** ఒయు వైస్‌చాన్స్‌లర్ నియంతృత్వ, అప్రజాస్వామిక సర్క్యులర్‌ను వాపస్ తీసుకోవాలని ఓయూ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఆదివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు వామపక్ష, దళిత, గిరిజన, బహుజన, ప్రజాస్వామ్య, అధికార, ప్రతిపక్ష పార్టీల విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి నేతలు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో ఎటువంటి ఉద్యమాలు, నినాదాలు ఇవ్వకూడదని సర్క్యులర్ విడుదల చేసిన రిజిస్ట్రార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదన్నారు. విశ్వ విద్యాలయాలలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు. విద్యార్థులు సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహి స్తారు అనే కనీస అవగాహన లేకుండా నిర్ణయాలు చేయడం విసి అజ్ఞానాన్ని తెలుపుతుందన్నారు. విసి అంటే విద్యార్థులకు, ప్రొఫెసర్లకు, నాన్ టీచింగ్ స్టాఫ్‌కి అందుబాటులో ఉండాలి అనే సోయి మరిచి తానొక కార్పొరేట్ కంపెనీ సిఈఓగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సీఎం, ప్రభుత్వ పెద్దలు ఈ అంశంపై తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ విధానం ఐతే ఓయూ విద్యార్థులు ఆగ్రహానికి గురి కావల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి నేతలు ఎస్.నాగేశ్వర రావు,సుమంత్, ఆర్.ఎల్ మూర్తి, ఉదయ్, గ్యార నరేష్, నెల్లి సత్య,నలిగంటి శరత్, దర్శన్, పల్లెర్ల సుధాకర్, కొమ్ము శేఖర్, ఎల్. నాగరాజు, జిడి.అనిల్ దశరథ్ ,రాజేష్, జంగయ్య,కోట శ్రీనివాస్, వలిగొండ నరసింహ, మంద్ల రవి,ది తాళ్ళ అజయ్,వేదాంత మౌర్య, చాగంటి రాజేష్ (స్పోర్ట్స్ ఫెడరేషన్) , విజయ్ నాయక్, కరణ్ దివాకర్, శ్రీకాంత్, ప్రశాంత్,రాకేష్, మురళీ, అజయ్, సామ్రాట్, మందా రాజు, జార్జి రెడ్డి,ఓయూ నాయకులు స్వాతి, రుక్మత్ పాషా, అంజి, ఓయూ నాయకులు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో గురుకులాలు, హాస్టల్ భవనాలు నిర్మించాలి

## జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య



ధర్నాలో నినాదాలు చేస్తున్న ఆర్.కృష్ణయ్య

**ధర్నాచౌక్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములలో గురుకుల భవనాలు, ప్రభుత్వ హాస్టల్ భవనాలు నిర్మించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గచ్చి బౌలి తదితర ప్రాంతాలలో ప్రభుత్వ భూములను వేలం వేయాలనే ప్రభుత్వ ఆలోచనను నిరసిస్తూ ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీసీ యువ జన సంఘం అధ్యక్షులు జి.అంజి, నీల వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ధర్నాకు ముఖ్యఅతిధిగా హాజరై ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలకు, పేదల ఇళ్లకు ఉపయోగ పడాల్సిన ప్రభుత్వ స్థలాలను అమ్మితే భావితరా లకు ఏమి మిగుల్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాలు వేలం వేయటం మానుకోవాలని, లేని పక్షం ప్రధాని మోదీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చ రించారు. రాష్ట్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న 295 హాస్టళ్లలో ఒక్క హాస్టల్‌కూ సొంత భవనం లేదని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలు ఉండి, కేవలం బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు లేవంటే ప్రభు త్వానికి పేద విద్యార్థుల పట్ల ఎంత నిర్లక్ష్యమో అర్థమవుతోందని ఆరోపించారు.బీసీ విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తే సమాజానికే నష్టమని, మానవ వనరులను తీర్చి దిద్దలేకపోతే దేశానికే నష్టమని హెచ్చరించారు. ప్రభుత్వం భూములు అమ్ముతూ ఉంటే విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దీనిపై పార్లమెంటులో చర్చలేవుతానని స్పష్టం చేశారు. కోట్లకు కోట్ల రూపాయలు అద్దె భవనా లకు అద్దెలు చెల్లించే బదులు అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మిస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మూడు సంవత్స రాలుగా ప్రభుత్వ హాస్టల్, గురుకుల భవనాల అద్దెలు చెల్లించటం లేదని, భవన యజమానుల నుండి వత్తిడి వస్తోందని, తక్షణమే అద్దె బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో అనంతయ్య, ర్యాగ రమేష్, సుధాకర్, లింగ స్వామి, ఆశిష్‌గౌడ్, శివ, నరేష్, నిఖిల్, తిరుపతయ్య, నాగరాజు, రామకృష్ణ, ఎస్.రవి కుమార్‌యాదవ్, నిఖిల్, బాలస్వామి పాల్గొన్నారు.

## దుర్గమ్మ నామస్మరణతో మార్మోగిన ఏడుపాయల


భక్తుల పూజలు అందుకుంటున్న వనదుర్గాభవానీమాత

**పాపన్నపేట, మార్చి 16, ప్రభాతవార్త:**
అమ్మలగన్న మాయమ్మ దుర్గమ్మ అంటూ భక్తులు అమ్మవారిని స్మరిస్తూ ఏడుపాయల వనదుర్గాభవానీమాతను ఆదివారం భక్తులు దర్శించుకున్నారు. ఆదివారం సెలవురోజుకావడంతో ఆయాప్రాంతాలనుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికిచేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలోభాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరపాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడిబియ్యంనింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో అర్చకులు వేకువజామున వేద మంత్రాలువల్లిస్తూ అమ్మవారి మూలవిరాట్‌విగ్రహానికి అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలు, రంగురంగుపూలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. వేసవికాలంకావడంతో చలువపందిళ్లు లేక భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు మండుటెండల్లో వేచి చూడాల్సిన దయనీయస్థితిని ఎదుర్కొన్నారు. రాజగోపురంనుంచి ఆలయంవరకు చలువపందిళ్లు ఏర్పాటుచేయకుండా, ప్రసాదంకౌంటర్‌వద్ద చలువపందిరి ఏర్పాటుచేయడంపట్ల భక్తులు ఆలయ అధికారితీరుపై అసహనం వ్యక్తం చేశారు. మండుటెండల్లో ఆలయదర్శనానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకర్‌శర్మ, పార్థివశర్మ, నాగరాజుశర్మ, మురళిశర్మలువేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తనసిబ్బందితో నిఘా ఏర్పాటుచేశారు.

## ఘనంగా ఆశం దస్తగిరి దర్గా ఉత్సవం


గంధాన్ని ఊరేగిస్తున్న దర్గా నిర్వాహకులు హైమద్ అలీ

**చౌటకూరు, మార్చి 16, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన చౌటకూరులో వెలిసిన ఆశం దస్తగిర్ దర్గా 12వ ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా దర్గాకు దట్టీలుకప్పి ప్రత్యేకప్రార్థనలు చేశారు. దర్గా ఆవరణలో ఖవ్వాలి, ఫాత కార్యక్రమాలు కొనసాగాయి. దర్గాకుచేరుకున్న భక్తులకు అన్నదానంచేశారు. దర్గాను దర్శించుకునేందుకు చౌటకూరుగ్రామస్థులతోపాటు పరిసరగ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలోచేరుకుని ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్న సాగర్ పీఠాధిపతి ఖలీల్ హుస్సేన్, జోగిపేటకుచెందిన ఆధ్యాత్మికగురువు డాక్టర్ రజాక్ అలీలు భక్తులకు ప్రవచనాలు, భక్తిసందేశాలు వినిపించారు. మానవజన్మ ఎత్తిన ప్రతి ఒక్కరు నిత్యం దైవాన్నిస్మరించుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సిర్గాపూర్, మార్చి 16, ప్రభాతవార్త:**
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచితవ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్‌నాయకులు ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిల ఆదేశాలమేరకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మనిష్‌పాటిల్ ఆధ్వర్యంలో దహనంచేశారు. జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌నుంచి శివాజీచౌక్‌వరకు ఊరేగించి దహనంచేశారు. జగదీశ్వర్‌రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దుచేయాలని నాయకులు డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్‌లు యాదవరెడ్డి, శ్రీనివాసరావుపాటిల్, నాయకులు జమీల్, అఫ్రోజ్, రవిపాటిల్, ఉప్పరి విఠల్, నరేందర్, మధు, పీరప్ప, నగేష్, సంతోష్, పండరి, భూముగొండ నారాయణ, మల్లయ్య, రాములు, క్రిష్ణ, వీరన్న, రామారావు, రమేష్, రాజప్ప, తుకారాం, పరశురాం, రాజునాయక్, గోపాల్, సుభాష్‌పాటిల్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రుల దిష్టిబొమ్మలు దగ్ధం


కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డిల దిష్టిబొమ్మలను తగలబెడుతున్న కాంగ్రెస్‌నేతలు

**మనూర్, మార్చి 16, ప్రభాతవార్త:**
శాసనసభస్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచితవాఖ్యలుచేసిన మాజీమంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మలను మండలకేంద్రమైన మనూర్‌లో ప్రధానరహదారిపై కాంగ్రెస్‌నాయకులు దగ్ధంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సాయిలు, రాఘవచారి, జగదీశ్వర్‌రెడ్డి, న్యాయవాది సంగన్న, సుభాష్‌రావుపాటిల్, బిరదర్ దత్తు, అశోక్‌పాటిల్, శ్రీకాంత్‌రెడ్డి, ఖదీర్, తుకారాం, ఆకాష్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజు, చీకటిసతీష్, దూలుగొండముదిరాజ్ సతీష్ జూకంటి నగేష్, డవురు సంతోష్‌లు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మను దహనంచేసిన కాంగ్రెస్‌శ్రేణులు


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**దుబ్బాక, మార్చి 16, ప్రభాతవార్త:**
తెలంగాణ ఉద్యమకాలంనుంచి నేటివరకు బిఆర్‌ఎస్‌పార్టీకి, నాయకులకు దళితులంటే చిన్నచూపేనని దుబ్బాకపట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కొంగరి రవి, మాజీ ఎఎంసి వైస్‌చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్‌లు అన్నారు. స్పీకర్‌పై సూర్యపేటఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిచేసిన అనుచితవ్యాఖ్యలకునిరసనగా టిపిసిసి పిలుపుమేరకు ఆదివారం జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మనుదహనంచేసి నిరసనవ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ దళితులనుమోసంచేసినఘనత బిఆర్‌ఎస్‌పార్టీకే దక్కుతుందన్నారు. జగదీశ్వర్‌రెడ్డిసస్పెన్షన్ ఎత్తివేయాలంటూ కెటిఆర్ ఆమరణనిరాహారదీక్షకు పూనుకుంటాననిమాట్లాడటం సిగ్గుచేటన్నారు. అన్ని వర్గాలప్రజలను చిన్నచూపుచూడడం బిఆర్‌ఎస్‌నాయకులకు వెన్నతో పెట్టినవిద్య అన్నారు. స్పీకర్‌పైచేసిన అనుచితవ్యాఖ్యలకువెంటనే జగదీశ్వర్‌రెడ్డి క్షమాపణచెప్పాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో శ్రమజీవులకు మానసిక ఉల్లాసం

**-సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు**



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు

**పటాన్‌చెరు, మార్చి 16, ప్రభాతవార్త:**
గత 40 సంవత్సరాలుగా కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్‌యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పేర్కొన్నారు. సంగారెడ్డిజిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో గల శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధంగా ఐక్యంగా ఒకేనాయకత్వంలో40సంవత్సరాలు(19852025) పూర్తిచేసుకుంటున్న సందర్భంగా 40వ వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. శాండ్విక్‌కార్మికులు శ్రమజీవులే కాదని ఆటపాటలతోపాటు సామాజికకార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈకార్యక్రమంలోభాగంగా ఆదివారం మండలంలోని పోచారం గ్రామపరిధిలోగల క్రీడామైదానంలో కార్మికులకు నిర్వహిస్తున్న క్రికెట్‌పోటీలను సిఐటియు రాష్ట్రఅధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు ముఖ్యఅతిథిగా హాజరై క్రికెట్‌పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా చుక్కారాములు బ్యాటింగ్‌చేసి కార్మికులనుఉత్సాహపరిచారు. అనంతరం రాములు మాట్లాడుతు ఒక పరిశ్రమలో 40సంవత్సరాలపాటు ఒకే నాయకత్వంలో కార్మికులను ఐక్యంగానిలబెట్టి ఇతరులకు సాధ్యంకాని అనేక అద్భుతవిజయాలు సాధించడం అనేది చారిత్రాత్మకమని అన్నారు. కార్మికసంక్షేమంపై రాజీలేనిపోరాటం, పరిశ్రమలో నూతన కార్మికులు రావడానికి యూనియన్ నాయకత్వం ఎప్పటికప్పుడు తీసుకున్న ఎత్తుగడల ద్వారా, పటిష్ఠమైన కారకర్తలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఇది సాధ్యమైందన్నారు. మధ్యమధ్యలో వస్తున్న అవాంతరాలను చైతన్యం గల శాండ్విక్ కార్మికులు వాటిని అధిగమిస్తారని ధీమా వ్యక్తంచేశారు. కుల, మతాలకు అతీతంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఈప్రాంతంలో ఒక ఆదర్శవంతమైన ట్రేడ్ యూనియన్‌గా సేవలు అందిస్తుందని, జీతభత్యాలు, సౌకర్యాలే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో కూడా కార్మికసోదరులు చురుకుగా పాల్గొంటున్నారన్నారు. కార్మికులసంక్షేమంకొరకు నాలుగుకాలనీలు నిర్మించిన ఘనతకూడా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్‌కే దక్కుతుందని జిల్లాలో ఒక ఆదర్శవంతమైన ట్రేడ్ యూనియన్‌గా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ముందుంటుందని చుక్క రాములు పేర్కొన్నారు. 40వ వార్షికోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకొని స్వర్ణోత్సవాల వైపుకి మనప్రయాణంసాగాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. గత కొన్నిరోజులుగా కార్యక్రమాలు నిర్వహించుకుంటు వచ్చేనెల13నశాండ్విక్ ఎంప్లాయిస్‌యూనియన్ 40 వసంతాల ముగింపు ఉత్సవాలు మండలంలోని కార్దనూర్‌లో గల జె ఫంక్షన్ హాల్‌లో ఉంటాయని ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని ఉత్సవాలను విజయవంతంచేయాలని ఈసందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. క్రికెట్ పోటీలలోపాల్గొంటున్నవారికి ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో శాండ్విక్ యూనియన్‌నాయకులు పాండురంగారెడ్డి, మనోహర్, వీరారావు, సదాశివరెడ్డి, హెచ్. వెంకట్‌రావు, బి. మల్లేశంకె. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టి మీదుగా జాతీయరహదారికి ప్రతిపాదనలు


రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కంగ్టి, మార్చి 16, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన కంగ్టిమీదుగా లాతూర్‌వరకు జాతీయరహదారి నిర్మాణానికి అనుమతులు మంజూరుచేయాలని రాష్ట్ర రోడ్డురవాణసంస్థ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కేంద్ర రోడ్డురవాణశాఖమంత్రి నితిన్ జైరాం గడ్కరీకి ప్రతిపాదనలుపంపారు. సంగారెడ్డిజిల్లాలోని ఉసిరికెపల్లినుంచి లాతూర్‌వరకు నారాయణఖేడ్, చాప్ట(కె), వాసర్, కంగ్టి, దేగుల్‌వాడిలవీదుగా కర్నాటకలోని చింతాకి, ఔరాద్‌గుండా మహారాష్ట్రలోని ఉద్గీర్, లాతూర్‌వరకు జాతీయ రహదారి నిర్మిస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని రాష్ట్రమంత్రి కేంద్ర మంత్రికి ప్రతిపాదనలుపంపారు. ప్రతిపాదనలుపంపిన రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగాకలుసుకుని శాలువాతోసత్కరించి పూల బొకేను అందించి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ రహదారి మంజూరుకు రాష్ట్రంనుంచి కేంద్రానికి ప్రతిపాదనలుపంపినట్లు తెలుసుకున్న మండల ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## దళిత స్పీకర్‌ను అవమానించడం తగదు


కెటిఆర్, జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనంచేస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, మార్చి 16, ప్రభాతవార్త:**
దళితస్పీకర్‌ను అవమానించిన బిఆర్‌ఎస్‌పార్టీ దళితసమాజానికి క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చేసిన అనుచితవ్యాఖ్యలపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆగ్రహంవ్యక్తంచేస్తూ ఆదివారం చిన్నశంకరంపేట పట్టణకేంద్రంలోని బస్టాండ్‌చౌరస్తావద్ద కెటిఆర్, జగదీశ్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దహనంచేశారు. వారు మాట్లాడుతూ దళిత స్పీకర్ ఉండటంసహించలేక, ఆహంకారంతో రాజ్యాంగబద్ధపదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దళితసమాజానికి, తెలంగాణ సమాజానికి క్షమాపణచెప్పాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ మాజీ సర్పంచి రాజారెడ్డి, నాయకులు మనోజ్, గోపాల్‌రెడ్డి, ప్రభాకర్, గణేష్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్‌రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దుచేయాలి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట నర్సా రెడ్డి

**గజ్వేల్, మార్చి 16, ప్రభాతవార్త:**
బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దుచేయాలని జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి డిమాండ్‌చేశారు. ఆదివారం పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ పిలుపుమేరకు గజ్వేల్‌పట్టణంలోని తూంకుంట నర్సారెడ్డి నివాసంనుండి ఇందిరాపార్కు చౌరస్తావరకు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల దిష్టిబొమ్మలను ర్యాలీగా తీసుకువచ్చి దగ్ధంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితద్రోహి కెసిఆర్ అని, రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కెసిఆర్‌కు అహంకారంతగ్గలేదన్నారు. ఎస్సీ, ఎస్టీప్రజాప్రతినిధులు అంటే బిఆర్‌ఎస్‌పార్టీకి చిన్నచూపుకాగా, రాజ్యాంగబద్ధంగా నియమితులైన గవర్నర్, శాసనసభాపతిలను కూడా వారు వదలలేదని ఎద్దేవాచేశారు. ఈకార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్, మాజీ కార్పొరేషన్‌చైర్మన్ భూంరెడ్డి, మున్సిపల్ మాజీచైర్మన్ గాడిపల్లి భాస్కర్, పిసిసినాయకులు న్యాయవాది సాజిద్ బేగ్, కాంగ్రెస్‌పట్టణ ప్రధానకార్యదర్శి నక్క రాములుగౌడ్, సమీర్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, ఎండి. షరీఫ్, మైనార్టీ నాయకుడు అజ్గర్, నాయకులు అరుణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, గాడిపల్లి శ్రీను, జూపల్లి లక్ష్మణ్, నంగునూరి సత్యనారాయణ, గుండు లక్ష్మణ్, శివులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేస్తాం


మాట్లాడుతున్న ఉపాధ్యాయసంఘం రాష్ట్రకార్యదర్శి శ్రీనాకర్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, మార్చి 16, ప్రభాతవార్త:**
ఎన్నికల సమయంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కారిస్తామని హామీఇచ్చి అధికారంలోకి రాగానే సిఎం రాష్ట్ర ఆర్థికపరిస్థితివంకతో మొండి చెయ్యిచూపడం సరికాదని తెలంగాణప్రాంత ఉపాధ్యాయసంఘం(తపస్) రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్‌రెడ్డి అన్నారు. జిల్లాకేంద్రంలో ఆదివారం తపస్ జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తలసమావేశంలో పాల్గొనిఎన్నికల్లోఉద్యోగ, ఉపాధ్యాయులకుఇచ్చినహామీలను వెంటనేనెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు వైవి శశి, జిల్లాబాధ్యులు లింగమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, దేవదాస్, జైపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# స్పీకర్‌పై వ్యాఖ్యలకు భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు


సిద్దిపేటలో దిష్టిబొమ్మలను దహనంచేసి నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం


చిన్నకోడూరులో నిరసన వ్యక్తంచేస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
టిపిసిసి పిలుపుమేరకు అసెంబ్లీలో స్పీకర్‌పై సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. నియోజకవర్గంలోని సిద్దిపేట, నంగునూర్, చిన్నకోడూరుమండలాలలో ఆదివారం ఎమ్మెల్యేలు కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనంచేసి నిరసనలు వ్యక్తంచేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు.

**సిద్దిపేట పట్టణంలో..**
బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభామర్యాదలను పాటించడం లేదని ప్రతిపక్షంలో ఉండే అర్హత బిఆర్‌ఎస్‌కు లేదని టిపిసిసిసభ్యులు దరిపల్లి చంద్రం, సిద్దిపేట పట్టణ అధ్యక్షులు ఎం.డి. ఇమామ్(అత్తు)లు అన్నారు. సిద్దిపేటజిల్లా కేంద్రంలోని పాతబస్టాండు అంబేద్కర్‌సర్కిల్‌వద్ద కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానపరిచేలా వ్యాఖ్యలుచేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డికి వత్తాసు పలుకున్న బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ దిష్టిబొమ్మలను దహనంచేశారు. కార్యక్రమంలో పార్టీనాయకులు మహేందర్, అంజయ్య, ముద్దం లక్ష్మి, ఎల్లంయాదవ్, రియాజ్, పూజల గోపికృష్ణ, సాకి ఆనంద్, షాబుద్దీన్, వహాబ్, అజ్మాత్, మహేందర్, గయాజుద్దీన్, గుండు రవితేజ, రజిని పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**
అసెంబ్లీ స్పీకర్ దళితబిడ్డ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆదేశాలమేరకు చిన్నకోడూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డి, హరీష్‌రావుల దిష్టిబొమ్మలను దహనంచేశారు. దళితనాయకులపై అనుచిత వ్యాఖ్యలుచేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు పరుశరాం, రాజు, రాజేష్, ప్రశాంత్, గుండు వెంకట్, గణేష్, వినోద్, జగన్, ఎల్లయ్య, మల్లేశం, శ్రీకాంత్‌రెడ్డి, రాజు, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో..**
స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరెడ్డిని సస్పెండ్‌చేయడంతో పాటు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, వెంటనే స్పీకర్‌కుక్షమాపణచెప్పాలనిటిపిసిసికార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్‌చేశారు. కార్యక్రమంలోపార్టీ నాయకులు యాదగిరి, నాగరాజు, కృష్ణ, వెంకటరెడ్డి, కిషన్, రాజు, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజేశం, నర్సింలు, ప్రసాద్, అశోక్, శేఖర్‌రెడ్డి, రాకేష్ పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన చంద్రశేఖర్‌రెడ్డి

**కంగ్టి, మార్చి 16, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని రాంతీర్థ్‌గ్రామానికి చెందిన యూత్‌కాంగ్రెస్ నాయకులు గణేష్‌ముదిరాజ్ కుమారుడు, కూమార్తెల నూతన వస్త్రాధారణ కార్యక్రమంలో డిసిసి ప్రధానకార్యదర్శిపాల్గొని చిన్నారులను ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రశేఖర్‌రెడ్డితోపాటు కాంగ్రెస్‌నాయకులు, మాజీసర్పంచ్ ఈశ్వరప్ప, సర్దార్, గుండు మోహన్, మాజీజడ్పీటిసిసభ్యులు రమేష్, పరశురామ్, సంగ్రామ్, నెహ్రు, రహీమ్, జిల్లానాయకులు రాములు, లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్, బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కారుడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు


కారుడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందు దృశ్యం

**సదాశివపేట, మార్చి 16, ప్రభాతార్త:**
సదాశివపేట పట్టణంలో కారుడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారంరాత్రికి ఇఫ్తార్‌విందును ఏర్పాటుచేశారు. ప్రతి ఒక్కరు మతసామరస్యంతో ఉండాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పట్టణంలోని పోలీసుఠాణాపక్కలో కార్ల అడ్డావద్ద ఏర్పాటుచేసిన ఇఫ్తార్‌విందులో ముస్లింలు పాల్గొని విందును ఆరగించారు. ప్రతి సంవత్సరం రంజాన్‌మాసంలో కారుడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్‌విందును ఏర్పాటుచేయడం శుభపరిణామమని కారుడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండినజీర్ గుర్తుచేశారు. కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి ఎండిఇబ్రహీం, ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, కారుడ్రైవర్స్ యూనియన్ నాయకులు శివ, సంతోష్‌కుమార్, ఖలీల్ పటేల్, మహబూబ్ అలీ, సత్తార్‌బాయి, తాజు, లాయక్, వెంకన్న, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సిర్గాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం దృశ్యం

**సిర్గాపూర్, మార్చి 16, ప్రబాతవార్త:**
మండలకేంద్రమైన సిర్గాపూర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆదివారం 2005-2006విద్యాసంవత్సరంలో 10వతరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు, పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. 19సంవత్సరాల తరువాత ఎక్కెడెక్కడో స్థిరపడ్డ పూర్వ స్నేహితులు ఒకచోట కలుసుకుని కుశలప్రశ్నలు వేసుకుంటూ కులాసాగా రోజును గడిపారు. నాడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగాసన్మానించి ఆశీర్వచనాలు అందుకున్నారు. పూర్వవిద్యార్థుల కష్టసుఖాలో ప్రతి ఒక్కరు పాలుపంచుకుందామని పూర్వవిద్యార్థులు తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీమంత్రుల చిత్రపటాలు దగ్ధం


మాజీ మంత్రుల చిత్రపటాలను తగలబెడుతున్న కాంగ్రెస్ నేతలు

**కంది, మార్చి 16, ప్రభాతవార్త:**
శాసనసభస్పీకర్ గడ్డం ప్రసాద్‌పై మాజీమంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, జగదీశ్వర్‌రెడ్డిలు అనుచితవ్యాఖ్యలు చేయడం రాజ్యాంగాన్ని ఖూనీచేయడమే అని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మోతిలాల్ ఖండించారు. అనుచితవ్యాఖ్యలుచేసిన మాజీమంత్రుల చిత్రపటాలను కాంగ్రెస్‌అధిష్ఠానం పిలుపుమేరకు ఆదివారం కందిచౌరస్తాలో బిఆర్‌ఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ చిత్రపటాలను దహనంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు, సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి చీరియాల ఆంజనేయులు, బేగంపేట మాజీ ఉపసర్పంచ్ మహేష్‌గౌడ్, రుద్రారం ప్రకాష్, చిన్న, సాయి, శ్రీరామ్‌తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రుల దిష్టిబొమ్మలు దగ్ధం


కెటిఆర్, జగదీశ్వర్‌రెడ్డిల దిష్టిబొమ్మలను దగ్ధంచేస్తున్న కాంగ్రెస్‌నేతలు

**కంగ్టి, మార్చి 16, ప్రభాతవార్త:**
శాసనసభస్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచితవ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, జగదీశ్వర్‌రెడ్డిల దిష్టిబొమ్మలను మండలకేంద్రమైన కంగ్టిలో కాంగ్రెస్‌నాయకులు దహనంచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిసభ్యులు సర్దార్ రాథోడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్‌రెడ్డి, మాజీ సొసైటీచైర్మన్ మనోజ్‌కుమార్, డైరెక్టర్ కుపేందర్‌రెడ్డి, లక్ష్మణ్, బాబుపటేల్, రాథోడ్ లక్ష్మణ్, రాంకిషన్, లొండె నర్సిములు, కల్యాణ్‌రావుపాటిల్, దేవిదాస్ పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం


జడ్పీహెచ్ఎస్ పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం దృశ్యం

**సదాశివపేట, మార్చి 16, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని నిజాంపూర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో 1997-98 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో విద్యను అందుకున్న విద్యార్థులు ఆదివారం సదాశివపేటలోని ఓఫంక్షన్‌హాల్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనాన్ని ఆనందోత్సవాలతో ఘనంగాజరుపుకున్నారు. విద్యాబుద్ధులుచెప్పిన ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి శాలువాలతోసత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు. విద్యార్థులు పాతజ్ఞాపకాలను నెమరేసుకుంటూ ఉల్లాసంగా రోజును గడిపారు.